ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 13, డిసెంబర్ 2023

## కేసీఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కాలేరు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: కొన్ని రోజుల క్రితం బాత్రూంలో జారిపడటంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని కాలేరు ఆకాంక్షించారు.



2024 సంవత్సరానికి సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




2

కాంగ్రెస్ ప్రభుత్వం మనకంటే బాగా చేయాలని కోరుకుందాం!: హరీశ్ రావు



2

టీఎస్ పీఎస్సీ చైర్మన్ కు షాక్.. రాజీనామాను ఆమోదించని గవర్నర్ తమిళిసై



2

# నిరంతరం అందుబాటులో ఉంటా..

- ప్రజల సమస్యలు పరిష్కరిస్తా
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 12:** నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం అంబర్ పేట పోలీస్ స్టేషన్ ఎదుట మురుగు నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్న స్థానికుల ఫిర్యాదు మేరకు ఆయన సంబంధిత అధికారులతో కలసి సమస్య తీవ్రతను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం రామకృష్ణ , డీజీఎం విష్ణు వర్ధన్, జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్రాజు , మేనేజర్లు మాజీద్, రోహిత్ తో పాటు అంబర్ పేట పీఎస్ ఇన్ స్పెక్టర్ అశోక్ తదితరులు ఉన్నారు



మురుగు సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

### అమావాస్య సందర్భంగా ఆర్య వైశ్యుల అన్నదారం... ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 12: అమావాస్య సందర్భంగా అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో




స్వయంగా పరిశీలించారు. వెంటనే సమస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మంగళవారం ప్రేమ్ నగర్ గ్రీన్ ల్యాండ్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు కూన అంజయ్య , ఆకుల రమేష్, తిరుపతి గుప్తా, హరిబాబు శరణ్య, బొడ్డు వెంకటేశం, నంగునూరు రమేశ్ , నేతి శ్రీనివాస్, అంజయ్య , వెంకటేశ్, లోకేష్, ప్రభాకర్, గట్టు భాస్కర్ తదితరులు ఉన్నారు. 41 గ్రీన్ ల్యాండ్ చౌరస్తా వద్ద ఆర్య వైశ్యుల అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు



# పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్..
## ఆ సామాజిక వర్గానికే పీసీసీ పగ్గాలు..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల పై ఫోకస్ పెట్టింది.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం బిజిబిజీగా ఉన్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ గా.. అటు ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. సీఎంగా అన్ని వ్యవహారాలను చూస్తూనే.. పార్టీ కార్యక్రమాలను భుజాన వేసుకుని ముందుకు నడిపిస్తున్నారు. ఈ తరుణంలో పూర్తిస్థాయిలో పీసీసీ నియామకంపై గాంధీభవన్ లో జోరుగా చర్చ జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికలకు 3 నేలలు మాత్రమే ఉండడంతో పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. 17 స్థానాల్లో దాదాపు 15 %--% 16 స్థానాలు కైవసం చేసుకోవాలని భావిస్తున్నారు.. అందులో భాగంగా పూర్తి స్థాయి పీసీసీ నియామకంపై హైకమాండ్ దృష్టి పెట్టింది. అయితే, ముఖ్యమంత్రిగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండడం, డిప్యూటీ సీఎంగా ఎస్సి సామాజిక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పీసీసీ పదవి బీసీలకు ఇవ్వనున్నారనే చర్చ జరుగుతుంది. అయితే పీసీసీ ఆశిస్తున్న వారిలో సీనియర్ నేతలైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మధుయాష్కి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ ల పేర్లు వినిపిస్తున్నాయి. పీసీసీ బీసీలకు ఇస్తే.. బీసీలకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో సమ ప్రాధాన్యత కల్పిస్తుందని ఎన్నికల్లో కూడా అన్ని వర్గాల వారు అండగా నిలబడే అవకాశం ఉందని చర్చ జరుగుతుంది. మంత్రి వర్గంలో మైనార్టీలకు స్థానం లేకపోవడంతో ఒకవేళ పీసీసీ మైనారిటీలకు అవకాశం కల్పిస్తే.. సీనియర్ నేత షబ్బీర్ అలీ కి ఇచ్చే అవకాశం ఉంది. షబ్బీర్ అలీ సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు.. ముందు నుంచి రేవంత్‌కి అండగా ఉన్నారు. షబ్బీర్ అలీని మంత్రి వర్గంలోకి తిసుకోవాలని సీఎం భావిస్తున్నారు. ఒకవేళ ఆయనకు మంత్రి పదవి దక్కకపోతే పీసీసీ రెసులో ఉండే అవకాశం ఉంది. వీరితో పాటు గతంలో పీసీసీ ఆశించి ఎన్నికల్లో ఓటమి చెందిన జగ్గారెడ్డి, జీవన్ రెడ్డి లు సైతం పీసీసీ ఆశిస్తున్నట్లు సమాచారం.. ఒకవేళ సామాజిక సమీకరణలను అధిష్టానం దృష్టిలో పెట్టుకుంటే బీసీలకే పీసీసీ వచ్చే అవకాశం ఉందని గాంధీభవన్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.

# తెలంగాణ బీజేపీలో కీలక మార్పులు.?
# కిషన్ రెడ్డి తప్పుకోనున్నారా.?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: బీజేపీ హైకమాండ్ తెలంగాణ కాషాయ పార్టీని ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. కమలం పార్టీ రాష్ట్ర సారథిగా ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని నియమించారు. బీజేపీ హైకమాండ్ ఒత్తిడితో పార్టీ పగ్గాలు చేపట్టిన కిషన్ రెడ్డి శక్తి మేర కష్టపడ్డారు. ఎన్నికల్లో 8 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇతరులకు ఇవ్వాలని కిషన్ రెడ్డి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై బీజేపీ హైకమాండ్ కసరత్తు మొదలుపెట్టింది. తెలంగాణ కాషాయ దళపతిగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై పార్టీలో విస్తృత చర్చ కొనసాగుతోంది. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కొత్తగా ఎటువంటి ప్రయోగాలు చేయకుండా కంటిన్యూ కావాలని ఓ వైపు యోచిస్తోంది. అయితే రాష్ట్ర నేతల మధ్య సమన్వయం లేకపోవడం పార్టీకి ఇబ్బందిగా మారింది. రాష్ట్ర స్థాయి నేతలు ఎవరికి వారు సోషల్ మీడియాలో సొంత పార్టీలో ప్రత్యర్థులను డీగ్రేడ్ చేస్తూ కామెంట్స్ పెట్టడం పార్టీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఇక పార్టీ ఫుల్ టైమర్ గా పనిచేసిన రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ వెళ్లిపోయిన తర్వాత%ౌా% కొత్తగా ఎవరిని నియమించలేదు. దీంతో రాష్ట్ర పార్టీ నేతల సమన్వయం పెద్ద తలనొప్పిగా మారింది. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర పార్టీగా అధ్యక్షుడిగా అదనపు బాధ్యతలు మోస్తున్నారు. రాజ్యసభ సభ్యుడు డా లక్ష్మణ్ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులుగా, పార్లమెంటరీ బోర్డు సభ్యులుగా ఉన్నారు. ఇక ఎంపీ బండి సంజయ్.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. వీరందరిని పక్కన పెట్టి కొత్త నేతను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని పార్టీ హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. గతంలో బండారు దత్తాత్రేయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర సంస్థాగత కార్యదర్శిగా పనిచేసి మహారాజ్ గంజ్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. ఇటీవల మధ్యప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా విష్ణుదత్త శర్మను నియమించింది. ఇతను ఏబీవీపీ జాతీయ సంఘటన కార్యదర్శి, ఫుల్ టైమర్ గా పనిచేశారు. అదేతరహాలో తెలంగాణ బీజేపీ పగ్గాలు%ౌా% గతంలో ఇక్కడ రాష్ట్ర సంఘటన కార్యదర్శిగా పనిచేసిన మంత్రి శ్రీనివాస్‌కు ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై జాతీయ పార్టీ కసరత్తు చేస్తున్నారు. చండిఘడ్ కేంద్రంగా పంజాబ్ సంఘటన కార్యదర్శిగా పనిచేస్తున్న మంత్రి శ్రీనివాస్ కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తారా ? కొత్త ప్రయోగం చేస్తారా ? లేదా అన్నది చూడాలి. మరోవైపు మధ్యప్రదేశ్ బీజేపీ ఇంఛార్జ్ గా ఉన్న మురళీధర్ రావు కూడా రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీ హైకమాండ్ ప్రయోగం చేస్తుందా ? లేదా ? అన్నది చూడాలి.



అంబర్ పేటలో గోపీనాథ్ ముండే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అంబర్ పేట వంజరి సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులు

## వంజరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గోపీనాథ్ ముండే జయంతి వేడుకలు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 12: మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత గోపీనాథ్ ముండే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ న్యూపటేల్ నగర్ కమ్యూనిటీ హాల్లో అంబర్ పేట వంజరి సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గోపినాథ్ ముండే చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకల్లో వంజరి సంఘం ప్రతినిధులు సాల్వేరు చిత్తంరావు, కాలేరు నాగరాజు, డౌరీ గంగరాజు, వారే బాలకృష్ణ, కొండేరి సాయికుమార్, కె. రాజు, ఎదిగని అశోక్, ఎంకె రాజు, పోత్నక్ నాగరాజు, అంద మహేష్, బండి మధుసూదన్, అంద ద్వారక్, భవనక కిశోర్, సారంగి అశోక్ తదితరులు ఉన్నారు.

# త్వరలోనే కొత్త రేషన్ కార్డులు
## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** తమ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని%ౌా%దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ప్రకటన చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇటీవల గెలిచి అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పథకంలో భాగంగా ఈరోజు పౌర శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఒక కేజీ రేషన్ బియ్యానికి 39 రూపాయల ఖర్చు భరిస్తుందని చెప్పాడు. అలాగే ప్రభుత్వం నెలకు 1.81 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తుండగా అందులో 90% ఎవరు ఆ బియ్యాన్ని తినడం లేదని తెలిపారు. కొందరు డీలర్లు ఆ బియ్యాన్ని రీసైకిల్ చేసి పౌల్ట్రీ బీర్ల కంపెనీలకు తరలించి అమ్ముకుంటున్నారని ఆరోపించాడు ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాగా%ౌా% తెలంగాణ రాష్ట్రంలో కొత్త సంక్షేమ పథకాలను పొందాలంటే ఈ రేషన్ కార్డులు తప్పనిసరి. వీటి కోసం తెలంగాణలోని చాలామంది సామాన్య ప్రజలు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నారు. దాదాపు 9 ఏళ్ల నుంచి అంటే 2014 నుంచి ఇంతవరకు గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయలేకపోయింది.

## సీఎం రేవంత్‌రెడ్డితో ఎంఐఎం ఎమ్మెల్యేల భేటీ ..పాతబస్తీ అభివృద్ధిపై చర్చ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంగళవారం ఎంఐఎం ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సారథ్యంలో ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేలు.. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎంఐఎం ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమై పాతబస్తీ, మూసీ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించిన ఎంఐఎం పార్టీ...సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కావడంతో ఆసక్తి నెలకొంది. సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి..అన్ని శాఖలపై వరుస రివ్యూలు నిర్వహిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

# నన్ను చూసేందుకు రావొద్దు..

### పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** తనను పరామర్శించేందుకు ఎవరూ యశోద ఆసుపత్రికి రావొద్దని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం వీడియో సందేశం విడుదల చేశారు. “10 రోజుల వరకు నన్ను కలిసేందుకు ఎవరూ రావొద్దు. ఆసుపత్రిలో వందలాది మంది రోగులకు ఇబ్బంది కలగకూడదు. ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నందున ఎవరూ రావొద్దని వైద్యులు చెప్పారు. నేను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాను. త్వరలో సాధారణ స్థితికి చేరుకుని మీ మధ్యకు వస్తా. కోలుకున్న తర్వాత తప్పకుండా ప్రతి ఒక్కరినీ కలుస్తా. నా పట్ల అభిమానం చూపుతున్న కోట్లాది ప్రజలకు కృతజ్ఞతలు. దయచేసి సహకరించండి” అని పార్టీ శ్రేణులు, అభిమానులకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.




తెలంగాణల కిక్కు దింపుతరంట... లక్ష బెల్ట్ షాపులు క్లోజేనట!




విగతా...2లో

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ప్రజావాణికి పోటెత్తిన జనం- డబుల్ బెడ్‌రూం, భూ సమస్యలే అధికం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. మంగళవారం ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు పలు సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చారు. ఇప్పటి వరకు 5 వేలపై చిలుకు ఫిర్యాదులు అధికారులకు అందాయి. రెండు పడుకగదుల ఇళ్లు, పెన్షన్లు, భూముల సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన దివ్యాంగుల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం మనకంటే బాగా చేయాలని కోరుకుందాం!: హరీశ్ రావు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారని, టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడూ ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ఆ ఇబ్బందులను ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2004లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిందని, తెలంగాణపై కేసీఆర్‌కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని వ్యాఖ్యానించారు. పద్నాలుగేళ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామన్నారు. ఓడినందుకు కుంగిపోవద్దని... వచ్చే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపిద్దామన్నారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో ఈసారి గులాబీ జెండా ఎగిరిందని కార్యకర్తలకు కితాబునిచ్చారు. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ పొంగిపోలేదని, లేనప్పుడు కుంగిపోదని అన్నారు. బీఆర్ఎస్ అధికారపక్షంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మనం ప్రజల పక్షాన్నే ఉంటామన్నారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశమిచ్చారని, మనకంటే బాగా పని చేయాలని కోరుకుందామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు.

### ఐపీఎస్ అధికారి అంజనీకుమార్‌పై
## సస్పెన్షన్‌ను ఎత్తివేసిన ఎన్నికల సంఘం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** ఐపీఎస్ అధికారి అంజనీకుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎన్నికల సంఘం ఎత్తివేసింది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు పూర్తిగా విడుదల కాకముందే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన అప్పటి డీజీపీ అంజనీకుమార్ చర్యను ఈసీ తీవ్రంగా పరిగణించి సస్పెండ్ చేసింది. తనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ అంజనీకుమార్ ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఓట్ల లెక్కింపు రోజున తాను ఉద్దేశపూర్వకంగా రేవంత్‌ను కలిసి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించలేదని, రేవంత్ పిలిస్తేనే తాను వెళ్లినట్టు వివరణ ఇచ్చారు. భవిష్యత్తులో మరోమారు ఇలాంటివి జరగవని హామీ ఇచ్చారు. అంజనీకుమార్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సీఈసీ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ మంగళవారం నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణల కిక్కు దింపుతరంట...లక్ష బెల్ట్ షాపులు క్లోజేనట....




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయాలే దిశగా అడుగులు వేస్తుంది. బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్రామాల్లోని బెల్ట్ షాపులతో యువత మద్యానికి బానిస అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోం ది. ఈ క్రమంలో రాష్ట్రంలోని బెల్ట్ షాపుల క్లోజ్ కు ప్రణాళికలు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రౌం డ్ వర్క్ చేస్తున్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపుల ను క్లోజ్ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరిచింది. మేనిఫె స్టోలో పెట్టినట్లుగానే రాష్ట్రంలో బెల్ట్ షాపులను క్లోజ్ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 2 వేల 620 వైన్స్‌లు ఉన్నాయి వైన్స్ షాపులకు అనుబం ధంగా గ్రామాల్లో లక్షకు పై గా బెల్ట్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం12 వేల 769 గ్రామపంచాయ తీలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 6 నుంచి 10 కి పైగా బెల్ట్ షాపులున్నాయి. ఈ లెక్కన యావరేజ్ గా చూస్తే రాష్ట్రంలో లక్ష 10 వేలకు పైగా బెల్ట్ షాపులన్నాయి. 24 గంటల పాటు బెల్ట్ షాపుల్లో లిక్కర్ ను అమ్ముతుండటం, రాష్ట్రంలోని యువత ఎక్కువగా మద్యానికి బానిసగా మారటం, అనాధికారికంగా బెల్ట్ షాపు యాజమానులు దందా చేస్తున్నారన్న ఆరోపణలతో బెల్ట్ షాపులు క్లోజ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బెల్ట్ షాపు లు క్లోజ్ చేయకుంటే వారిపై కేసులు పెట్టేలా ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తుంది. లిక్కర్?సేల్స్?ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తోంది. ఇటీవల ఎన్నికల కోడ్?వల్ల బెల్టుషాపులు బంద్?చేశారు. కొత్త లైసెన్సీల వ్యాపారం డిసెంబర్1 నుంచి మొదలైంది. కాబట్టి మళ్లీ కొత్తగా బెల్టుషాపులతో అగ్రిమెంట్లు జరుగుతున్నాయి. హోల్‌సేల్, రిటైల్‌పేరుతో రెండు రకాల లిక్కర్‌దందా నడుస్తోంది. గ్రామాల్లో బెల్టుషాపులు తీసేస్తే ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.16 వేల కోట్ల ఆదాయం తగ్గొచ్చని ఎక్సైజ్‌శాఖ అంచానా వేస్తుంది.

### ఏపీకి ప్రత్యేక హెూదాపై
## మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి సంచలన వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వాలంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా ప్రధాని హెూదాలో మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించాలని కేంద్రాన్ని కోరు తానని చెప్పారు. పొరుగు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పి ంచే విషయంలో తనవంతు కృషి చేస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను తెలంగాణ, ఏపీ రాష్ట్రాలుగా విభజించిన కేంద్ర ప్రభు త్వం.. ఇరు రాష్ట్రాల ప్రయోజనాల కోసం పలు హామీలు ఇచ్చిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆ యన మీడియాతో మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందేనిని అన్నారు. ఢిల్లీలో త్వరలో తెలంగాణ భవ న్ నిర్మిస్తామని చెప్పారు. హైదరాబాద్ కు వెళ్లాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ విషయంపై చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ఏఐ) చైర్మన్ ను కలవనున్నట్లు మంత్రి చెప్పారు. తెలంగాణలో 340 కిలోమీటర్ల మేర హైవేను ఆరు లైన్లుగా అభివృద్ధి చేయాలని కోరనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

## టీఎస్ పీఎస్సీ చైర్మన్ కు షాక్.. రాజీనామాను ఆమోదించని గవర్నర్ తమిళిసై



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బి.జనార్దన్ రెడ్డికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై షాకిచ్చారు. ఆయన రాజీనామాను ఆమె ఆమోదించలేదు. జనార్దన్ రెడ్డి రాజీనామాను గవర్నర్ ఆమోదించినట్టు సోమవారం వార్తలు వచ్చాయి. ఈ వార్తలు అవాస్తవమని రాజ్ భవన్ ఒక ప్రకటనను విడుదల చేసింది. రాజీనామాను ఆమోదించలేదని స్పష్టం చేసింది. గ్రూప్-1 క్వశ్చన్ పేపర్ లీకులకు బాధ్యులు ఎవరో తేల్చకుండా జనార్దన్ రెడ్డి రాజీనామాను ఆమోదించలేనని గవర్నర్ చెప్పినట్టు సమాచారం. మరోవైపు, టీఎస్ పీఎస్సీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించనున్నారు. పేపర్ లీకేజీ, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను అధికారులతో సమీక్షించనున్నారు. టీఎస్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 పేపర్ లీక్ అంశం రాష్ట్రాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన కారణంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది.



## కేసీఆర్ ను పరామర్శించిన కేఏ పాల్..
### ఆయిల్ తో మరోసారి వచ్చి ప్రార్థనలు చేస్తానన్న పాల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను సినీ, రాజకీయ ప్రముఖులు పరామర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీడీపీ అధినేత చంద్రబాబు, మెగాస్టార్ చిరంజీవి తదితర ప్రముఖులు ఆయనను పరామర్శించిన సంగతి తెలిసిందే. తాజాగా కేసీఆర్ ను ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పరామర్శించారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని తాను ప్రార్థిస్తున్నానని ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ పాల్ తెలిపారు. కేటీఆర్ ను తొలిసారి కలిశానని, తనతో ఆయన హృదయపూర్వకంగా మాట్లాడారని చెప్పారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అద్భుతమైన ఆయిల్ తో ఆసుపత్రికి వచ్చి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థన చేస్తానని తెలిపారు. రాజకీయాలు వేరు, వ్యక్తిగత జీవితాలు వేరని... కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించడం శుభపరిణామమని అన్నారు. త్వరలోనే కేసీఆర్ అద్భుతమైన స్వస్థత పొందుతారని, గతంలో కంటే యాక్టివ్ గా ఉంటారని చెప్పారు.

## 2024 సంవత్సరానికి సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: 2024 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. వచ్చే ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం 27 సాధారణ సెలవులు, 25 ఐచ్ఛిక సెలవులను ప్రకటించింది. 2024 జనవరి 1న ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం సెలవును ప్రకటించింది. దీనికి బదులు ఫిబ్రవరి 10వ తేదీన రెండో శనివారాన్ని పని దినంగా ప్రకటించింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటల్ చట్టం కింద 23 సాధారణ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

### రేవంత్ రెడ్డి సెక్రటరీగా
## ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసిం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఇప్పటికే జంట నగరాల పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లను ప్రభుత్వం మార్చింది. తాజాగా మరో మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటరీగా ఐపీఎస్ అధికారి షానవాజ్ ఖాసింను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుతం షానవాజ్ ఖాసిం హైదరాబాద్ రేంజ్ ఐజీగా ఉన్నారు. మరోవైపు హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సైబరాబద్ సీపీగా అవినాశ్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబు నియమితులయ్యారు. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ సీపీ చౌహాన్ లను డీజీపీకి అటాచ్ చేశారు. వీరికి ఇంకా పోస్టింగ్ లు ఇవ్వలేదు. హైదరాబాద్ సీపీగా ఉన్న సందీప్ శాండిల్యను నార్కోటిక్స్ వింగ్ డైరెక్టర్ గా బదిలీ చేశారు.

### రాజాసింగ్, కడియం, పల్లా రాజేశ్వరరెడ్డి వ్యాఖ్యలపై
## డీజీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12:** బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలపై తెలంగాణ డీజీపీ రవిగుప్తాకు కాంగ్రెస్ నేతలు మంగళవారం ఫిర్యాదు చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శులు కైలాశ్ నేత, చారుకొండ వెంకటేశ్, మధుసూదన్ రెడ్డిలు డీజీపీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదును అందించారు. ఇటీవల బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వరరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు... డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యేలు కుట్ర పన్ని ఒకే రకమైన స్టేట్‌మెంట్ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేలు తమ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అందుకే డీజీపీకి ఫిర్యాదు చేశామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేలు రాష్ట్రంలో కుట్రలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని కులగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డీజీపీ రవిగుప్తాకు వినతిపత్రం ఇచ్చామని, సమగ్రంగా అధ్యయనం చేయాలని కోరామన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఎమ్మెల్యేల వ్యాఖ్యలను గమనిస్తున్నారన్నారు.




### 17న జరగాల్సిన
## జెన్‌కో రాతపరీక్షలు వాయిదా

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: ఈ నెల 17వ తేదీన జరగాల్సిన జెన్‌కో రాత పరీక్షలు వాయిదా పడ్డాయి. అదే రోజు ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నందున జెన్‌కో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు జెన్‌కో ప్రకటించింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలంగాణ జెన్‌కో తెలిపింది. తెలంగాణ జెన్‌కోలో 339 అసిస్టెంట్ ఇంజినీర్, 60 కెమిస్ట్ పోస్టుల భర్తీకి అక్టోబరు 5న నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి అక్టోబరు 7 నుంచి నవంబరు 10 వరకు దరఖాస్తులు స్వీకరించారు. నవంబరు 14, 15 తేదీల్లో దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించారు. డిసెంబర్ 17న పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. కానీ వాయిదా పడింది. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్వహణతో పాటు ఇప్పటికే ఉన్న పాత విద్యుత్ కేంద్రాల అవసరాల కోసం ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.



### ఫైబర్ నెట్ కేసు..
## విచారణను వచ్చే నెలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 12: ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను జనవరి 17కి జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదిలతో కూడిన ధర్మాసనం వాయిదా వేసింది. కేసుకు సంబంధించి ఇటు చంద్రబాబు కానీ, అటువైపు ఏపీ ప్రభుత్వం కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని సూచించింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. మరోవైపు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడాల్సి ఉంది. ఈ కేసులో తీర్పు ఇతర కేసులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్
బుధవారం 13, డిసెంబర్ 2023


## స్టాక్ మార్కెట్లకు అమ్మకాల సెగ

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవాకం నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మార్కెట్లు ప్రారంభమైనప్పటికీ... ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంలో నష్టాల్లోకి జారుకున్నాయి. మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 377 పాయింట్లు నష్టపోయి 69,551కి పడిపోయింది. నిఫ్టీ 90 పాయింట్లు కోల్పోయి 20,906కి దిగజారింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:అల్ట్రాటెక్ సిమెంట్ (1.87%), యాక్సిస్ బ్యాంక్ (1.28%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (1.07%), టీసీఎస్ (0.82%), విప్రో (0.43%). టాప్ లూజర్స్: సన్ ఫార్మా (-1.90%), మారుతి (-1.87%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-1.71%), టైటాన్ (-1.71%), రిలయన్స్ (-1.43%).



## మద్యం కోసం తండ్రిని చంపిన కొడుకు.. జీవిత ఖైదు విధించిన కోర్టు



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 12:** అది 2022 ఫిబ్రవరి పదో తేదీ. ఒక్కసారిగా ఆ గ్రామంలో కలవరం. ఎందుకంటే కళ్ళ ముందు కనిపించే అప్పన్న విగతజీవిగా మారాడు. తల నుంచి రక్తం కారుతోంది. ఇంతకీ అప్పన్న పై దాడి చేసింది ఎవరోకాదు కన్న కొడుకే..! ఒక్కసారిగా అవాక్కైన కుటుంబ సభ్యులు, స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. ఏడదిన్నర తర్వాత న్యాయస్థానం ఆ కొడుకుకు తగిన శిక్షే వేసింది. అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మాధవ నగరం గ్రామం. 70 ఏళ్ల అప్పన్న.. తన కొడుకు సత్తిబాబు ఇతర కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. మద్యానికి బానిసైన సత్తిబాబు.. డబ్బుల కోసం ఇంట్లో తరచూ గొడవలు పడేవాడు. ఆదాయం తీసుకొచ్చింది లేదు కానీ.. ఉన్నదంతా ఖర్చు పెట్టి మద్యం తాగేసేవాడు. గత ఏడాది ఫిబ్రవరి 10న.. ఇంటికి వచ్చి గొడవ పడిన సత్తిబాబు.. తండ్రి అప్పన్న తో వాగ్వాదానికి దిగాడు. మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని గొడవ ప్రారంభించాడు. అందుకు అప్పన్న నిరాకరించడంతో.. కోపంతో ఊగిపోయాడు సత్తిబాబు. అక్కడే ఉన్న కర్రతో తండ్రి అప్పన్న తలపై బలంగా కొట్టాడు. దీంతో అప్పన్న తీవ్ర గాయాలపాలై.. కొడుకు చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. తండ్రిని హత్య చేశాక సత్తిబాబు అక్కడ నుంచి మెల్లగా జారుకున్నాడు.కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు సత్తిబాబును అరెస్టు చేసి కోర్టు ఆదేశాలతో రిమాండ్ కు తరలించారు. కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి.. కోర్టులో చార్జ్ చేయటం దాఖలు చేశారు పోలీసులు. సాక్షాధారాల ఆధారంగా విశాఖ రెండో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి కీలక తీర్పు ఇచ్చారు. తండ్రిని హత్య చేసిన కొడుకు గండ్రకోట సత్తిబాబుకు జీవిత ఖైదు విధించారు. ఎంతపాటు మరో ఐదు వేల రూపాయల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశించారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్టు ఎస్పీ మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు. కేసును త్వరితగతిన విచారణ చేసి సాక్షదారులను కోర్టు సమర్పించి నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

## పోస్టుమార్టం పేరుతో మృతదేహం కళ్లు మాయం..

### వైద్యులే కాజేశారంటూ బంధువుల ఆరోపణలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12: ఉరి వేసుకుని మృతి చెందిన యువతి మృతదేహానికి ప్రభుత్వ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం యువతి మృతదేహాన్ని బంధువులకు అప్పగించగా.. ఆమె 'కళ్లు' మాయమయ్యాంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిర్వహించిన ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బందే అందుకు కారణమంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా మేజిస్ట్రేట్ విచారణకు ఆదేశించారు. యువతి మృతదేహానికి మరోసారి పోస్టుమార్టం నిర్వహిం చాలంటూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని బదాయు జిల్లాకు చెందిన పూజ (20) అనే యువతి ముజారియా ప్రాంతంలోని రసుల గ్రామంలో ఆదివారం ఉరికి వేలాడుతూ కనిపించింది. వరకట్నం కోసం ఆమెను హత్యచేసి, ఆత్మహత్యగా చిత్రీకరించినట్లు యువతి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె మృత దేహాన్ని సోమవారం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆమె మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా.. ఆమె కళ్లు మాయమైనట్లు గుర్తించారు. పోస్టుమార్టం సమయంలోనే కళ్లను తొలగించారంటూ వైద్యులు, సిబ్బందిపై కుటుంబ సభ్యులు ఆరోపించారు.



ఈ క్రమంలో వారు జిల్లా మేజిస్ట్రేట్ మనోజ్ కుమార్‌ను ఆశ్రయించారు. ఆసుపత్రి వైద్యులు అవయవ అక్రమ రవాణాలో పాల్పడుతున్నారని ఆరోపిస్తూ.. వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. రెండో సారి పోస్టుమార్టం చేస్తారన్నారు. ఎవరైనా దోషులుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని మేజిస్ట్రేట్ మనోజ్ కుమార్ తెలిపారు. దీనిపై చీఫ్ మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ వర్ష్నే మాట్లాడుతూ.. రెండవ సారి పోస్ట్ మార్టం నిర్వహిస్తామని, మొత్తం ప్రక్రియను వీడియో తీసి, ఆ నివేదిక సమర్పించాలని జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశించారని తెలిపారు.

## బోరు బావి నుంచి గులాబీ రంగు నీళ్లు..భయబ్రాంతులకు గురవుతున్న స్థానికులు



ఇయ్యాల్టి న్యూస్, మంచిర్యాల , డిసెంబర్ 12: మంచిర్యాల జిల్లా చెన్నూరులో కలకలం రేగింది. చెన్నూరు పట్టణంలోని కొత్తగూడెం కాలనీకి చెందిన కట్ట శ్రీనివాస చారి అనే ఓ ఇంటి బోర్ నుండి గులాబీ రంగు లో నీరు రావడం ఆందోళనకు కారణమైంది. నిన్న రాత్రి వరకు స్వచ్ఛమైన నీటిని అందించిన కట్ట శ్రీనివాస చారి బోరు.. ఒక్కసారిగా ఉదయం గులాబీ నీటి దారతో దర్శనం ఇవ్వడంతో చారి కుటుంబ సభ్యులు విస్తుపోక తప్పలేదు. ఏకబిగువునా బోరు నుండి గులాబీ రంగులో నీరు ప్రవాహం కొనసాగుతూనే ఉండటంతో భయబ్రాంతులకు గురైన ఇంటి యజమాని శ్రీనివాస్ స్థానికులకు సమాచారం ఇవ్వడంతో గులాబీ రంగు నీటి విషయం చెన్నూరు అంతా దావానంలా వ్యాపించింది. దీంతో గులాబీ రంగు నీటిని చూసేందుకు కట్ట శ్రీనివాస్ ఇంటికి క్యూ కట్టారు స్థానికులు. అయితే ఈ గులాబీ నీటిదారకు కారణాలేంటి.. నీరు విష తుల్యం కావడం కారణంగానే ఇలా జరిగిందా లేక ఇంకా ఏదైనా కారణముందా అన్న ఆందోళన ఆ కాలనీ వాసులను భయబ్రాంతులకు గురి చేసింది. కట్ట శ్రీనివాస్ బోరు నుండి గులాబీ రంగు నీరు రావడంతో ఆ ఇంటి పక్కనే ఉన్న కాలనీ వాసులు తమ బోరునుండి కూడా అలాంటి నీళ్లే వస్తున్నాయేమో అని పరీక్షించడం కనిపించింది. అయితే కేవలం ఆ ఒక్కఇంటి బోర్ నుండే గులాభీ రంగు నీరు వస్తుండటంతో ఆ నీరు విషతుల్యమైందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే అధికారులు ఈ నీటిని పరీక్షించి కారణాలు తెలుసుకోవాలని కోరుతున్నారు చెన్నూరు పట్టణ వాసులు.అయితే ఇలాంటి ఘటనలే గతంలో ప్రపంచ వ్యాప్తంగా మూడు చోట్ల దర్శనమిచ్చాయి. గుజరాత్‌లోని బనాస్ కంఠ జిల్లా సుయిగామ్ గ్రామ సమీపంలోని ఓ చెరువులో నీళ్ల రంగు సడన్‌గా మారిపోయింది. నీళ్లన్ని గులాబీ రంగులో దర్శనమిచ్చాయి. దాంతో స్థానికులు అది దేవుడి లీలగా బావించి మొక్కులు చెల్లించుకున్నారు కూడా. నిపుణులు మాత్రం ఇది రసాయనిక చర్యగా భావించి.. ఆ నీటిని తాకకూడదంటూ హెచ్చరికలు జారీ చేశారు. మహారాష్ట్రలోను ఇలాంటి ఓ సంఘటన చోటుచేసుకుంది. బుల్దానా జిల్లాలోని లోణార్ చెరువులో నీళ్లు గులాబీ రంగులోకి మారిపోయాయి. ఆ చెరువు ముంబైకి కేవలం ఐదు వందల కిలోమీటర్ల దూరంలో ఉండగా%ా% 383 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు గులాబీ రంగులో మారడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది. నాగపూర్‌లోని నేషనల్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అధికారులు ఆ చెరువును పరిశోధించి%ా% ఓ రకమైన బాక్టీరియా కారణంగా ఇలా జరిగిందని తేల్చారు.

## లోకల్ ట్రైన్‌లో పోలీస్ కానిస్టేబుల్ ముందు డ్యాన్స్ చేసిన యువతి

### ఆ తర్వాత జరిగిన సీన్ చూస్తే..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12: ఇది ఇంటర్నెట్ యుగం.. ప్రతి ఒక్కరూ ఇక్కడ తమలోని టాలెంట్‌తో ఫేమస్ అవ్వాలని, పైకి రావడానికి ప్రయత్నిస్తారు. అందుకే నేటి తరం యువతి యువకులు ఎక్కడ పడితే అక్కడ రీల్స్ చేస్తూ హల్‌చల్ చేస్తున్నారు. రీల్స్, షార్ట్‌ల పేరుతో ఎక్కడపడితే అక్కడ వీడియోలు చేయడం మొదలుపెట్టారు. ఇప్పుడు అలాంటి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కొంత కాలం క్రితం ఢిల్లీ మెట్రోలో అమ్మాయిలు డ్యాన్స్ చేస్తున్న వీడియోలు చాలానే కనించాయి. ఇది కేవలం మెట్రోకే పరిమితం కాకుండా ఇప్పుడు ముంబై లోకల్ ట్రైన్‌లోకి కూడా ఎక్కేసి రీల్ బజార్లు ఓపెన్ చేశారు. ముంబయి లోకల్ రైలులో ఓ యువతి డ్యాన్స్ చేస్తున్న మరో వీడియో వైరల్ అవుతోంది. అంతలోనే తన వెనుకే నిలబడి ఉన్న ఓ పోలీసును గమనించింది. ఆ వెంటనే ఆమె తన డ్యాన్స్‌ను కాసేపు ఆపేసింది. ఆ తర్వాత జరిగిన ఘటన ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తున్నది ముంబై లోకల్ ట్రైన్. అయితే, నడుస్తున్న రైల్లో ఒక యువతి రీల్స్ చేస్తోంది.. కెమెరా వైపు చూస్తూ డ్యాన్స్ చేస్తోంది..అలా డ్యాన్స్ చేస్తూ ఆమె వెనకాలే ఉన్న ఓ పోలీస్



కానిస్టేబుల్‌ని ఢీకొట్టింది. యువతి డ్యాన్స్ చేస్తూ తన వెనుక నిలబడి ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌ని ఢీకొట్టి కంగారు పడుతుంది. దాంతో కాసేపు ఆగిపోయింది. ఏమంటారోనని కాస్త కంగారుపడింది.. కానీ, మొదట్లో కానిస్టేబుల్ ఆమెను ఏమైన మందలించాడో లేదో తెలియదు గానీ, డ్యాన్స్ ఆపేసిన యువతిని చూడాగానే ఆ మరు క్షణంలో అతను కూడా పోలీస్ యూనిఫారంలోనే యువతితో మాస్ డ్యాన్స్‌తో రెచ్చిపోయాడు. ఇదంతా చూసి లోకల్ ట్రైన్‌లో ఉన్న ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బాధ్యతగల ఉద్యోగి అయి ఉండి ఇలాంటి పని చేయటం ఏంటని ప్రయాణికులు మండిపడ్డారు.

## మళ్ళీ పాక్‌లో ఉగ్రదాడులు.. పోలీస్ స్టేషన్ పై దాడి.. 23 మంది మృతి..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12: తనకి ఆశ్రయం ఇచ్చి ఆకలి తీర్చడానికి పాముకి పాలు పోస్తే.. తిరిగి ఆ వ్యక్తిని కరిచింది అని పెద్దలు చెప్పిన విషయానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది దాయాది దేశంలోని వరుస ఉగ్రదాడులు. తాజాగా పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ దాడులకు పాల్పడ్డారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలో మంగళవారం ఉగ్రవాదులు పోలీసులను టార్గెట్ చేశారు. పోలీస్ స్టేషన్‌పై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 23 మంది పోలీసులు మరణించారు. ఈ ఉగ్రదాడిలో 16 మంది గాయపడినట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. క్షతగాత్రులందరినీ సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్సనందిస్తున్నారు. సమాచారం ప్రకారం దక్షిణ వజీరిస్తాన్ గిరిజన జిల్లా సరిహద్దులోని డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఉన్న దర్బన్ పోలీస్ స్టేషన్‌పై ఉగ్రవాదులు దాడి చేశారు. ఉగ్రవాదులు మొదట పేలుడు పదార్థాలున్న వాహనంతో పోలీస్ స్టేషన్ భవనంలోకి వచ్చి ఢీకొట్టారు. అనంతరం మోర్టార్ బాంబులతో దాడి చేశారు.



ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

స్థానిక పోలీస్ స్టేషన్ పై ఉగ్రవాదుల దాడి చేసిన తరువాత భద్రతా దళాలు, దాడికి మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం ఆరుగురు భద్రతా సిబ్బంది సహా 23 మంది మరణించారు. 16 మంది గాయపడ్డారు. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను కూడా పోలీసులు హతమార్చినట్లు ఖైబర్ పఖ్తునా?వ పోలీసులు తెలిపారు. మిగిలిన ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు. మొత్తం ఎంత మంది ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారు అన్న విషయం ఇంకా తెలియాల్సి ఉంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉగ్రదాడి గురించి సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి వెంటనే చర్యలు ప్రారంభించారు.

## కాప్-28 సమావేశాల్లో కలకలం.. వేదికపైకి దూసుకొచ్చి మణిపూర్ బాలిక నిరసన

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12: భూగోళంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని నియంత్రించడమే లక్ష్యంగా దుబాయ్‌లో జరుగుతున్న కాప్-28 సమావేశాల్లో ఇవాళ (మంగళవారం) కలకలం చెలరేగింది. మణిపూర్‌కు చెందిన లిసిప్రియా కాంగుజమ్ అనే 12 ఏళ్ల బాలిక అకస్మాత్తుగా చర్చా వేదికపైకి వచ్చి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాల వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేసింది. అంతేగాక శిలాజ ఇంధనాలకు వ్యతిరేకంగా వేదికపై ప్లకార్డును ప్రదర్శించింది .ఇదిలావుంటే.. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వాడకం కారణంగా భూమి సగటు ఉష్ణోగ్రతలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. అంతేకాదు, ఈ పరిణామం ఫలితంగా భవిష్యత్తులో అనూహ్యమైన వాతావరణ మార్పులు చోటుచేసుకుంటాయని, సముద్ర మట్టాలు పెరిగిపోయి తీర ప్రాంతాల్లోని ముంబై వంటి నగరాలు మునిగిపోతాయని శాస్త్రవేత్తలు చాలాకాలం నుంచి హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో లిసిప్రియ శిలాజ ఇంధనాలపై తన వ్యతిరేకతను స్పష్టంచేస్తూ నినాదాలు చేయడంతో కొంత సమయం అక్కడ గందరగోళం నెలకొంది. ఒక్కసారిగా వేదికపైకి దూసుకొచ్చిన లిసిప్రియ.. ప్రభుత్వాలన్నీ కలిసికట్టుగా శిలాజ ఇంధనాల వాడకాన్ని వెంటనే తగ్గించాలని నినదించింది.




చర్చలకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న వ్యక్తి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆమె వినలేదు. తాను చెప్పాలనుకున్న విషయాన్ని స్పష్టంగా అందరికీ వివరించింది. ఇంతలో ఇద్దరు భద్రతాసిబ్బంది లిసిప్రియను వేదిక పైనుంచి పక్కకు తీసుకెళ్లారు. అయితే సమావేశంలో ఉన్న వివిధ దేశాల సభ్యులు మాత్రం లిసిప్రియ చర్యను సమర్థిస్తూ చప్పట్లతో అభినందించారు. ఈ కాలపు యువత ఆశయాలకు లిసిప్రియ నిదర్శనమని కొనియాడారు.నిరసన అనంతరం లిసిప్రియ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేసింది . 'నేను నిరసన తెలియజేసినందుకు వారు నన్ను 30 నిమిషాల పాటు అదుపులోకి తీసుకున్నారు. శిలాజ ఇంధనాలు వాడొద్దని చెప్పడమే నేను చేసిన నేరం. మీరు నిజంగా శిలాజ ఇంధనాలను వ్యతిరేకిస్తే నాకు మద్దతివ్వండి. నిబంధలకు విరుద్ధంగా ఐక్యరాజ్యసమితి ప్రాంగణంలోనే బాలల హక్కుల ఉల్లంఘన జరిగింది' అంటూ ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్‌ను ట్విట్టర్‌లో ట్యాగ్ చేసింది.

## 20న ప్రధాని మోదీతో దీదీ భేటీ : పెండింగ్ నిధుల విడుదలకు కేంద్రంపై ఒత్తిడి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12: కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను విడుదల చేయాలని పశ్చిమ బెంగాల్ కోరుతోంది. కేంద్ర నిధుల విడుదల కోరుతూ ఈనె 20న ప్రధాని నరేంద్ర మోదీతో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమావేశం కానున్నారు.ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోరుతూ మమతా బెనర్జీ చేసిన వినతికి ప్రధాని కార్యాలయం (పీఎంఓ) సానుకూలంగా స్పందించిందని అధికారులు తెలిపారు. డిసెంబర్ 20 ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో మమతా బెనర్జీ భేటీ అవుతారు.కాగా, వివిధ పద్దుల కింద కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌కు రూ. 1.15 లక్షల కోట్ల బకాయిలు ఉందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటీవల వెల్లడించారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీతో దీదీ భేటీ కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.



## 'రిపబ్లిక్ డే'కు బైడెన్ భారత్‌కు రావడం లేదు.. క్వాడ్ మీటింగ్ కూడా వాయిదా

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 12: 2024, జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ క్రమంలో రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా బైడెన్ వస్తారని అందరూ అనుకున్నారు. కానీ, ఆయన రిపబ్లిక్ డే వేడుకలకు భారత్‌కు వచ్చే అవకాశం లేదని ఈ విషయం తెలిసిన వారు మంగళవారం తెలిపారు.బైడెన్ రాకపోవడం వల్ల జనవరిలో భారత్‌లో జరగాల్సిన క్వాడ్ సమ్మిట్ కూడా వాయిదా పడింది. క్వాడ్ సమ్మిట్ రీ షెడ్యూల్‌పై భారత్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకుకోలేదు. కాగా..ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన జీ-20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా భారత్ -అమెరికా ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ప్రధాని మోదీ జనవరి 26, 2024న భారత్‌లో పర్యటించాల్సిందిగా బిడెన్‌ను ఆహ్వానించారు.అదే సమయంలో సమయంలో క్వాడ్ సమ్మిట్ కూడా జరగనుంది. ఈ క్రమంలో శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడానికి బైడెన్‌ను ఆహ్వానించారు.క్వాడ్ గ్రూప్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ సభ్య దేశాలుగా ఉన్నాయి.అమెరికా లేకుండా సమ్మిట్ జరగడం కుదరదు కాబట్టి.. ఇతర దేశాలు సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు. అందుకే జనవరి 27న క్వాడ్ శిఖరాగ్ర సమావేశాన్నినిర్వహించే అవకాశాలను భారత్ పరిశీలిస్తోంది.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## బిగ్ బాస్ అషురెడ్డి నయా లుక్.. బ్యూటీఫుల్ స్టిల్స్ తో ఆకట్టుకుంటున్న జూ.సమంత

04 **ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** బిగ్ బాస్ ఫేమ్ అషురెడ్డి లేటెస్ట్ లుక్స్ తో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. స్టన్నింగ్ స్టిల్స్ తో మైమరిపిస్తోంది. తాజాగా యంగ్ నటి పంచుకున్న ఫొటోస్ చూస్తే చూపు తిప్పుకోవడం కష్టమనే చెప్పాలి.



చూసి ముర్వాలే



## 'సలార్' ఫస్ట్ సింగిల్ ఎప్పుడు రానుంది? సాలిడ్ అప్డేట్.!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రాబోతున్న భారీ యాక్షన్ ఫిల్మ్ 'సలార్'. ఈ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ రెండు భాగాలుగా రానుంది. మొదటి పార్ట్ గా విడుదల చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే చిత్రాన్ని సంబంధించిన టీజర్, ట్రైలర్ ను విడుదల చేసి ప్రపంచ ప్రేక్షకులను తమవైపు తిప్పుకున్న విషయం తెలిసిందే. అన్నీ బాగుంటే సెప్టెంబర్ చివరల్లోనే రావాల్సిన ఈ చిత్రం బెస్ట్ అవుట్ పుట్ కోసమని డిసెంబర్ లాస్ట్ వీక్ కు ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అయితే మొన్ననే 'సలార్ ట్రైలర్ ను విడుదల చేసింది టీమ్. దాంతో అభిమానులు సాటిస్ఫై కాలేదని మరో ట్రైలర్ నూ రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. ఈ క్రమంలో సినిమాపై కేవలం యాక్షన్ తోనే హైప్ తెప్పించారు. ఇప్పటి వరకు ఒక్క సాంగ్ ను కూడా రిలీజ్ చేయలేదు. కనీసం అప్డేట్ కూడా లేదు. 'కేజీఎఫ్'తో దుమ్ములేపిన రవి బస్రూర్ ఈ చిత్రానికి ఎలాంటి సంగీతం అందించారన్నది చాలా ఆసక్తికరంగా మారింది. కానీ మరో పది రోజుల్లో సినిమా రిలీజ్ ఉన్నా ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ ఇవ్వకపోవడంతో అసలు సాంగ్స్ ఉంటాయా? లేవా? అన్నది సందేహంగా మారింది. ఈక్రమంలో సోషల్ మీడియాలో సలార్ ఫస్ట్ సింగల్ పై బజ్ క్రియేట్ అయ్యింది. ఈ సాయంత్రమే సలార్ ఫస్ట్ సింగిల్ పై అనౌన్స్ మెంట్ రానుందని, రేపు ఉదయం ఫుల్ సాంగ్ రాబోతుందని అంటున్నారు. దీంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కానీ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. దానికోసమే అంతా వెయిట్ చేస్తున్నారు. సలార్ మొదటి పాట ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక చిత్రం అడ్వాన్స్డ్ బుకింగ్స్ లోనూ దుమ్ములేపుతోంది. ఇప్పటికే బుక్ మై షోలో బుకింగ్స్ మొదలయ్యాయి. సలార్ రన్ టైమ్ 2 గంటల 55 నిమిషాలుగా తెలుస్తోంది. అంటే దాదాపు మూడు గంటల పాటు ప్రభాస్ హోరాహోరా యుద్ధంతో థియేటర్లు బద్దలు కానున్నాయి. ఈ చిత్రాన్ని హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మాత విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్నారు. మలయాళ నటుడు పృథ్వీ రాజ్ సుకుమారన్, జగపతి బాబు, శ్రియా, ఈశ్వరీ రావు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దేవ అనే పాత్రలో ప్రభాస్ నటిస్తున్నారు. శృతి హాసన్ కథానాయిక. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. డిసెంబర్ 22న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా విడుదల కానుంది.

## చీరకట్టులో తమన్నా.. స్టార్ హీరోయిన్ లేటెస్ట్ ఫొటోస్!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సౌత్ లో కొన్నేళ్లపాటు దుమ్ములేపింది. స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లో జోరు చూపిస్తోంది. కెరీర్ లో విభిన్నమైన పాత్రలు పోషిస్తూ వస్తోంది. మరోవైపు బోల్డ్ సీన్లలోనూ నటిస్తూ అభిమానులు, ఆడియెన్స్ కు షాకిస్తోంది. ఇండస్ట్రీలోనే సెన్సేషన్ గా మారుతూ ఆడియెన్స్ ను తనవైపు తిప్పుకుంటోంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో రచ్చ చేస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలోనూ తమన్నా భాటియా స్టన్నింగ్ గా ఫొటోషూట్లు చేస్తూ వస్తోంది. నయా లుక్స్ తో మెస్మరైజ్ చేస్తోంది. లేటెస్ట్ ఫ్యాషన్ వేర్స్ లో దర్శనమిస్తూ కుర్రకారును అభిమానులను ఆకట్టుకుంటోంది. నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. చీరకట్టులో దర్శనమిచ్చిన తమన్నా భాటియా తన అందంతో మంత్రముగ్ధులను చేసింది. డీప్ బ్లౌజ్ లో, నడుము, బ్యాక్ అందాలు కనిపించేలా వెనుదిగిరి ఫొటోలకు ఘాటుగా ఫోజులిచ్చింది. మత్తెక్కించేలా, కవ్వించే స్టిల్స్ తో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేసింది.

## అభిమానులు ఆకలితో ఉన్నారు.. పవన్ కల్యాణ్ ఓజీపై మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హరిహరవీరమల్లు, సాహో ఫేం సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఓజీ , హరీష్ శంకర్ దర్శకత్వంలో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఉన్నాయి. అయితే ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పొలిటికల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా మారిపోయాడు పవన్ కల్యాణ్. ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో సినిమాల షూటింగ్స్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడ్డది.అయితే వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ గురించి క్లారిటీ ఇచ్చారు మేకర్స్. టైమ్‌లైన్ బర్త్ డే విషెస్‌తో నిండిపోయింది. అభిమానులు ఆకలితో ఉన్నారు. మీకు చెప్పాల్సింది ఏంటంటే.. ప్రస్తుతానికి మే షూటింగ్ చేయడం లేదు. కాబట్టి అప్‌డేట్స్ కోసం మరికొంత సమయం పడుతుంది.. అందుకే అప్పుడే వేచి చూడకండి.. అని ట్వీట్ చేశారు. ఈ లెక్కన పవన్ కల్యాణ్‌ను ఓజీగా సిల్వర్ స్క్రీన్‌పై చూడాలంటే మరింత సమయం పట్టనుందన్నమాట. అప్పటి వరకు వెయిట్ చేయాల్సిందే మరి. ఇప్పటికే ఓజీ నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. పవర్‌స్టార్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతోంది.

## నైట్ డ్రెస్‌లో పూనమ్ బజ్వా క్రేజీ పోజులు.. లేటెస్ట్ ఫోటోలకు ఇంటర్నెట్ షేకింగ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** నాగార్జున హీరోయిన్ పూనమ్ బజ్వా.. ఇప్పుడు గ్లామర్ ఐకాన్‌గా మారుతుంది. చేతిలో సినిమాలు లేవు కాదు, ఫోన్‌లో సోషల్ మీడియా ఉంది. అందుకే దాన్ని అన్ని రకాలుగా వాడుకుంటుంది. పూనమ్ బజ్వా నయా గ్లామర్ ఫోటోలతో దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆమె హద్దులు చెరిపేస్తే అందాల విందుతో నెటిజన్లకి షాకిస్తుంది. అందులో భాగంగా తాజాగా ఈ బ్యూటీ రెచ్చిపోయింది. గతంలో పొట్టి దుస్తుల్లో కనిపిస్తూ విజువల్ ట్రీట్ ఇచ్చే ఈ బ్యూటీ ఇప్పుడు ఏకంగా నైట్ డ్రెస్‌లో కనిపించింది. స్లీవ్ లెస్ బ్లాక్ డ్రెస్‌లో హొయలు పోయింది. అంతేకాదు కవ్వించే పోజులతో కుర్రాళ్లకి మత్తెక్కిస్తుంది. ఓవైపు థండర్ థైస్ ప్రదర్శిస్తూ మరింతగా హంట్ చేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఫ్యాన్స్ కి విజువల్ ట్రీట్ నిస్తున్నాయి.అందాల విందు చేస్తూ ఇంటర్నెట్‌ని ఊపేస్తుంది. కుర్రాళ్లకి చెమటలు పట్టిస్తుంది. తన ఫాలోయింగ్ పెంచుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా ఆదాయాన్ని పొందుతుంది.




## చీరకట్టులో ముగ్ధ మనోహరిలా.. మతిపోయేలా అనసూయ అందాల జోరు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** జబర్దస్త్ యాంకర్ గా అనసూయ బుల్లితెరపై సందడి చేసి పాపులర్ అయిన సంగతి తెలిసిందే. అయితే పూర్తిగా బుల్లితెరకు గుడ్ బై చెప్పి.. సినిమాలపై దృష్టి పెట్టింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా పాత్రలు చేస్తూ.. క్రేజ్ సంపాదించుకుంటున్న అనసూయ.. అటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది.రోజుకో ఫోటో షూట్ వదులుతూ.. నెటిజన్స్ ను తనవైపుకు తిప్పుకుంటూ.. అందాలు ఆరబోస్తుంది.తాజాగా చీరకట్టులో అనసూయ అందాలు ముగ్ధ మనోహరిలా.. మతిపోయేలా అనిపించాయి.చీరలో మమైరిచిపోయేలా చేసింది ఈ బ్యూటీ. 38 ఏళ్లు దాటినా.. పదరేళ్ల అమ్మాయిలా అందాలు ఆరబోస్తూ.. ట్రీట్ ఇస్తుంది.



## రంజుగా మారిన రుక్సార్ ధిల్లాన్ అందాలు.. ఈ లేటెస్ట్ హాట్ పిక్స్ చూస్తే అంతే...?



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 12:** రుక్సార్ ధిల్లాన్.. రన్ ఆంటోని అనే కన్నడ సినిమాతో సినీ రంగంలో అడుగు పెట్టింది. ఆ తర్వాత ఏడాదే అంటే 2017లో తెలుగులో ఆకతాయి అనే సినిమాలో చేసింది. అది కాగానే కృష్ణార్జున యుద్ధం, ఏబీసీడీ, ఆశోకవనంలో అర్జున్ కల్యాణం వంటి చిత్రాల్లోనూ నటించి మెప్పించింది .సన్నగా కరెంటు తీగలా ఉంటూనే.. ఫిట్ నెస్ ను మెయింటెన్ చేస్తుంటుంది. ఓవైపు సినిమాలు చేస్తూనే సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుందీ అమ్మడు.ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన సినీ అప్ డేట్స్, హాట్ హాట్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది.తాజాగా రుక్సార్ ధిల్లాన్ తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా తన అందమైన హాట్ ఫొటోలను షేర్ చేసింది. అందులో చిన్న చెడ్డీ వేసుకొని బ్రా కనిపించేలా షర్ట్ వేసుకొని బటన్స్ పెట్టకుండా రచ్చ చేసింది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838